




# కరపత్రం

SINCE 2014

బుధవారం జూన్ 4 2025 | సంపుటి :0 | సంచిక :230 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## జీ7 నుంచి భారత్‌కు రాని ఆహ్వానం..

## ఆరేళ్లలో తొలిసారి!

కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా ఆహ్వానం అందలేదు. దీంతో ఆరేళ్లలో తొలిసారి ఈ సదస్సుకు ప్రధాని మోదీ దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్-పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటేనని పేర్కొంది.

కెనడాలో జరగనున్న జీ7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంతో పాటు ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లపైనా చర్చించే అవకాశం ఉంది. అయితే, ఈ సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యే అవకాశం లేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీకి ఇంకా ఆహ్వానం పంపలేదని తెలిసింది. ఒకవేళ ఆహ్వానం వచ్చినా.. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని మోదీ అక్కడికి వెళ్లకపోవచ్చనే వాదన ఉంది. దీంతో జీ7లో ప్రధాని మోదీ పాల్గొనకపోవడం ఆరేళ్లలో తొలిసారి అవుతుంది.




ఇదే అంశంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, ఇటలీ, కెనడాతోపాటు జర్మనీ అధినేతలు జీ7 సదస్సులో పాల్గొననున్నారని, వీరితోపాటు బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా దేశాధినేతలకు ఆహ్వానం అందిందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ వెల్లడించారు. 2014కు ముందుకు జీ8గా ఉండేదని, నాటి ప్రధాని మన్మోహన్‌కు అప్పట్లో ఆహ్వానం వచ్చేదన్నారు. 2014 తర్వాత ఈ సంప్రదాయం కొనసాగినప్పటికీ.. ఆరేళ్లలో తొలిసారి మన ప్రధానికి ఆహ్వానం అందలేదన్నారు. ఎలా చూసినా.. దౌత్యపరంగా ఇదో భంగపాటేనన్నారు.

ఇదిలాఉంటే, జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటున్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు ఆఫ్రికా, దక్షిణఅమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు.




- లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తారు.
- ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక VROని నియమిస్తారు.
- త్వరలోనే 3,556 మంది నియామకం జరుగుతుంది.
- భూములకు రెవెన్యూ అధికారి కాపలాదారుగా ఉంటారు.
- భూ భారతి చట్టం దేశానికి ఒక మాణిక్యం లాంటిది.
- వచ్చే ఆగస్టు నాటికి ధరణి నుండి విముక్తి కల్పిస్తాం.
- రాష్ట్రంలో 413 రెవెన్యూ గ్రామాల్లో నక్షలు లేవు.

మిగతాది 2లో

## పది ఫలితాల్లో మానుకోట టాప్



2లో

## అత్యంత పారదర్శకంగా 'భూభారతి': డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం: రైతులకు ఎంతో ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని జాగ్రత్తగా రూపకల్పన చేశామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సహచర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మనుషులకు ఆధార్ లాగే భూములకు త్వరలో భూధార్‌ను తీసుకొస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భూభారతి చట్టం తెచ్చామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించి భూములను సర్వే చేయిస్తామని తెలిపారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి 3,500 మంది రెవెన్యూ అధికారులను నియమిస్తున్నామని పొంగులేటి చెప్పారు. 2లో..



»తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లాలోని ములుగుమాడులో జరిగిన రెవెన్యూ సదస్సులో 'భూభారతి' చట్టం గురించి మాట్లాడారు.

»రైతులకు అత్యంత పారదర్శకంగా, ఉపయోగపడేలా 'భూభారతి' చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం






### పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క

- ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పథకంలో భాగంగా ములుగు జడ్పీ కార్యాలయ ఆవరణలో నమూనా ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.
- రానున్న మేడారం మహాజాతర కోసం 135 కోట్ల పనులు చేపడుతున్నామని, ఇప్పటికే 35 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.
- పర్యాటక అభివృద్ధిలో భాగంగా 6 కోట్లతో పలు జంక్షన్లలో సింబల్స్ ఏర్పాటు చేస్తున్నారు.
- 5 కోట్లతో మేడారంలోని జంపన్న వాగుపై సుందరీకరణ పనులు పూర్తి చేయనున్నారు.

మిగతాది 2లో

## 5న విచారణకు హాజరు కాలేను!



మరో గడువు ఇవ్వాలని కోరిన మాజీ సీఎం కేసీఆర్

2లో

## డాలస్‌లో మహాత్ముడికి నివాళులర్పించిన కేటీఆర్

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అమెరికా పర్యటన కొనసాగుతోంది.



మిగతాది 2లో

## గోవధ నిషేధ చట్టం పటిష్ఠంగా అమలు చేయాలి: వీహెచ్‌పీ



మిగతాది 2లో

# పొట్యాల లో గంగాదేవి విగ్రహ ప్రతిష్ట:





## – హాజరైన రామగుండం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి కందుల సంధ్యారాణి... పోచం దంపతులు:

**పెద్దపల్లి జిల్లా కరపత్రం ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పోట్యాల గ్రామ గంగపుత్ర సంఘం ఆహ్వానం మేరకు గంగాదేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన బీజేపీ రామగుండం నియోజకవర్గం ఇంచార్జి కందుల సంధ్యారాణి ,పోచం దంపతులకు గంగపుత్ర సభ్యులు సాధర ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ....పోట్యాల గ్రామ ప్రజలకు, గంగపుత్రులకు ఆ గంగాదేవి చల్లని చూపు, దివనలు ఎల్లపుడూ ఉండాలని కోరుకుంటున్నమని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో బీజేపీ అంతర్గాం మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్, ఆకుల హరీష్, మాడ ప్రభాకర్ రెడ్డి, బోడకుంట మల్లన్న, సుదర్శన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిఐ ప్రవీణ్ కుమార్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు:




**పెద్దపల్లి జిల్లా కరపత్రం ప్రతినిధి**

రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్ కి అంతర్గాం మండల కాంగ్రెస్ నాయకులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సి ఐ ప్రవీణ్ కుమార్ కు పూల బోకె తో, పట్టు శాలువా తో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగుండం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్ది తిరుపతి గౌడ్ ,పొట్యాల తాజా మాజీ సర్పంచ్ నీరజ వెంకటేష్, మద్ది అనిల్, రమేష్, స్వామి ,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపత్రాల పంపిణి.

**కరపత్రం ప్రతినిధి బెజ్జంకి.**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తున్నది మన కాంగ్రెస్ ప్రభుత్వం అనే మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిసా రత్నాకర్ రెడ్డి అన్నారు. బుధవారం రోజు ఇల్లు లేని నిరుపేదలకు మండల కేంద్రంలో మంజూరు పంపిణీ పత్రాలను మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా మంజూరు పత్రాలను అందచేయటం జరుగుతుందని తెలిపారు .

# గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స

**ఇన్స్పెక్టర్ బి. సైదా**

గుర్తు తెలియని వాహనం, గుర్తు తెలియని వ్యక్తికి టక్కరి ఇవ్వగా ప్రాణాపాయ స్థితిలో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు మంగళవారము ఉదయం తెల్లవారుజామున రాజీవ్ రహదారి కిచెన్ హొటల్ సమీపంలో పై ఫోటోలో ఉన్న వ్యక్తికి గుర్తు తెలియని వాహనం టక్కరి ఇవ్వగా గాయాలై కిందపడి ఉన్నాడు వెంటనే పోలీసులు వెళ్లి అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రి తీసుకుని వచ్చి అడ్మిట్ చేసినారు ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది.

పై వ్యక్తిని గుర్తు పెట్టడానికి ఆనవాలు

- అందాజ వయసు 45 సంవత్సరాలు
- చామను ఛాయా కలర్
- తెలుపు రంగు పాయింట్
- నలుపు రంగు షర్టుపై తెలుపు గీతలు,

ముఖానికి కడుపులో గాయాల చికిత్స పొందుతున్నాడు పై వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినచో డయల్ 100 లేదా గజ్వేల్ ఇన్స్పెక్టర్ (సీఐ) 87126 67331 ఫోన్ చేసి సమాచారం అందించాలని గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా ఒక ప్రకటనలో తెలిపారు.

# సిపిఐ పార్టీ మండల 17వమహాసభలు విజయవంతం చేయండి

**గజ్వేల్ జున్ 03 కరపత్రం ప్రతినిధి**

ఈ నెల 4వ తేదీన గజ్వేల్ లో కోంలఅభిరాం ఫంక్షనలోజరిగే భారత కమ్యూనిస్టు పార్టీ గజ్వేల్ మండల 17వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ గజ్వేలు నియోజకవర్గ ఇన్చార్జి శివలింగ కృష్ణ అన్నారు సిపిఐ పార్టీ పేద ప్రజల పక్షాన కార్మికుల పక్షాన అనేకమైనటువంటి పోరాటాలు చేసి నపార్టీ ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీని అయినా పేర్కొన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుఅవలంబిస్తున్నటువంటి తీరును ఎప్పటికప్పుడు నిలదీస్తూ పేద ప్రజల పక్షాన నిలబడ్డటువంటిపార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ఆయన పేర్కొన్నారు

# 5న విచారణకు హాజరు కాలేను!

మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం బ్యారేజీల్లోని అవకతవకలపై విచారణ చేస్తున్న కమిషన్ ఎదుట ఈ నెల 5న హాజరు కాలేనంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కమిషన్‌కు విన్నవించారు. మరో తేదీన వస్తానని, గడువు ఇవ్వాలని కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్‌ను కోరారు. దీంతో కమిషన్ సానుకూలంగా స్పందించి... ఈ నెల 11న రావాలని సూచించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై న్యాయ విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ మే 19న మాజీ సీఎం కేసీఆర్, నాటి మంత్రులు ఈటల రాజేందర్(ఆర్థిక), తన్నీరు హరీశ్‌రావు(నీటిపారుదల)లకు నోటీసులు పంపింది. 5న కేసీఆర్, 6న ఈటల, 9న హరీశ్‌రావులు హాజరుకావాలని సూచించింది. ఈ క్రమంలో కమిషన్ ఎదుట హాజరై తమ బాణీ వినిపించేందుకు కేసీఆర్, హరీశ్‌రావులు సన్నద్ధమయ్యారు. ఒకటికి రెండుసార్లు వారిద్దరూ సమావేశమై విచారణలో వివరించాల్సిన అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ఇంతలో కేసీఆర్ విచారణకు మరో తేదీని కోరారు.

మరోవైపు కాళేశ్వరం విశిష్టతను పార్టీ శ్రేణులకు, ప్రజలకు తెలియజేయాలని భారాస నిర్ణయించింది. అందులో భాగంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మీడియాకు తెలంగాణభవన్‌లో హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చేందుకు నిర్ణయించగా చివరి సమయంలో వాయిదా వేశారు.

రేపు హైదరాబాద్‌కు జస్టిస్ ఘోష్: కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ బుధవారం సాయంత్రం కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. ఐదు నుంచి మలిదశ విచారణ ప్రక్రియను ప్రారంభించనున్నారు.

# డాలస్‌లో మహాత్ముడికి నివాళులర్పించిన కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అమెరికా పర్యటన కొనసాగుతోంది. దీనిలో భాగంగా డాలస్‌లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా భారతీయులందరినీ గాంధీ సమాయత్తం చేశారన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. అందుకే ప్రపంచవ్యాప్తంగా నేటికీ గాంధీని ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. అలాంటి విశ్వనాయకుడి విగ్రహాన్ని ఇంత పెద్ద ఎత్తున డాలస్ (ఇర్వింగ్)లో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రసాద్ తోటకూర, కార్యవర్గ సభ్యుల కృషిని కేటీఆర్ అభినందించారు. అనంతరం ఆ సంఘం వ్యవస్థాపక కార్యదర్శి రావు కల్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు, దశాబ్దకాలం పాటు రాష్ట్ర అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, వారి కుటుంబసభ్యులు చేసిన కృషి, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరని చెప్పారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కేసీఆర్ మార్గనిర్దేశంలో కేటీఆర్ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ తెలంగాణకు ఒక గళాన్ని ఇచ్చిందన్నారు.

డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ అమెరికాలో అతి పెద్దదైన గాంధీ స్మారకస్థలిని నిర్మించి 10 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఈ నిర్మాణం ప్రవాస భారతీయుల సమష్టి కృషి, ఐకమత్యానికి నిదర్శనమని చెప్పారు. దీన్ని సాకారం చేసేందుకు అనుమతులు ఇచ్చిన నగర అధికారులు, దాతలు, కార్యవర్గ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా డాలస్ సందర్శనకు వచ్చినవారు ఈ గాంధీ స్మారకస్థలిని సందర్శిస్తూనే ఉన్నారని చెప్పారు. అనంతరం కేటీఆర్‌ను బోర్డు సభ్యులు రావు కల్వాల, బీఎన్ రావు, తైయాబ్ కుండావాలా, మురళి వెన్నం, రాజేంద్ర వంకావాలా, అనంత్ మల్లవరపు, వినోద్ ఉప్పు, షబ్నం మాడ్గిల్‌తో కలిసి డా.ప్రసాద్ తోటకూర ఘనంగా సన్మానించారు. వందలాది ప్రవాస భారతీయులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో కోపెల్ సిటీ కౌన్సిల్ మెంబర్ రమేశ్ ప్రేమ్ కుమార్, ఎన్‌ఆర్‌ఐ భారాస అమెరికా విభాగం అధ్యక్షుడు తన్నీరు మహేశ్, ఎన్‌ఆర్‌ఐ భారాస గ్లోబల్ కన్వీనర్ బిగాల మహేశ్, నేతలు ఎల్.రమణ, తాతా మధు, గ్యాదరి బాలమల్లు, నవీన్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, పాడి కౌశిక్‌రెడ్డి, కర్నె ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, బాల్క సుమన్, గువ్వల బాలరాజు, గండ్ర వెంకటరమణారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, గాదరి కిశోర్, క్రాంతి కిరణ్, పైలట్ రోహిత్‌రెడ్డి, కోరుకంటి చందర్, నోముల భగత్, బానోతు చంద్రావతి, గండ్ర జ్యోతి, దామోదర్, జాన్సన్ నాయక్, అమరేందర్‌రెడ్డి, రఘువీర్‌సింగ్, యుగంధర్‌రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, అభిలాష్ రంగినేని, సోమ ఉపేందర్‌రెడ్డి, వంశీరెడ్డి, అరవింద్‌రావు తక్కెళ్లపల్లి తదితరులు పాల్గొన్నారు.

# గోవధ నిషేధ చట్టం పటిష్ఠంగా అమలు చేయాలి: వీహెచ్‌పీ

మొదటిపేజీ తరువాయి




దేశంలో గోవధ నిషేధ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) పిలుపునిచ్చింది. అక్రమంగా నిర్బంధించిన గోవులను విడిపించి గోశాలలకు తరలించేందుకు సోమవారం వీహెచ్‌పీ చేపట్టిన 'ఆపరేషన్ గోమాత..చలో పాతబస్తీ' కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. వీహెచ్‌పీ రాష్ట్ర కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఆపరేషన్ గోమాత కార్యక్రమంలో వీహెచ్‌పీ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, గోరక్ష విభాగ్ ప్రాంత ప్రముఖ్ రమేశ్‌జీ, బజరంగ్‌దళ్ పూర్వ అధ్యక్షుడు సుభాష్ చందర్, అఖిల భారత గోశాల ఫౌండేషన్ అధ్యక్షుడు బాలకృష్ణ గురుస్వామి, తెలంగాణ గోశాలల అధ్యక్షులు విజయరామ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో గోవధ జరుగుతోందని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెక్‌పోస్టులను దాటుకుని నగరానికి గోవులు ఎలా చేరుకున్నాయని ప్రశ్నించారు. ఈ విషయంలో పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సుల్తాన్‌బజార్ ఎస్సై మధుసూదన్ ఫిర్యాదు మేరకు పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణలపై వీహెచ్‌పీ ప్రతినిధులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై నరేశ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ నరసింహ పేర్కొన్నారు.

# అత్యంత పారదర్శకంగా 'భూభారతి': డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మొదటిపేజీ తరువాయి

మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విప్లవాత్మక చట్టాన్ని తమ ప్రభుత్వం తెచ్చిందన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా.. భూముల సమస్యలు పరిష్కారం కాలేదని చెప్పారు. భూభారతితో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.

# ప్రతి రైతుకు భూదార్ నంబర్ ఇస్తాం. .మీ భూములకు కాపాలదారుగా వీఆర్వోను పెడ్తం: పొంగులేటి

మొదటిపేజీ తరువాయి

ప్రతి రైతుకు ఒక భూధార్ నెంబర్ ఇస్తామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఖమ్మంలో భూ భారతి రెవెన్యూ సదస్సులో మాట్లాడిన ఆయన..ఈ రోజు నుంచి అధికారులే ప్రతి రెవెన్యూ విలేజ్ లో మీ ఇంటికి వచ్చి సర్వే చేస్తారని చెప్పారు. రైతులు ఏ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి రైతు కు ఒక్క భూధార్ నెంబర్.. లైసెన్స్డ సర్వేయర్ లను ఇస్తాం. అలాగే ప్రతి రెవెన్యూ విలేజ్ కి ఒక్క విఆర్ఓను ఇస్తామని చెప్పారు. త్వరలోనే 3,556 మంది నియామకం జరగనుందన్నారు. భూములకు రెవెన్యూ అధికారి కాపలా దారుడిగా ఉంటారని చెప్పారు.

దేశానికి మాణిక్యం వంటి చట్టం భూ భారతి. దేశ వ్యాప్తంగా సర్వే చేసి ఈ పథకం తీసుకొచ్చాం. ఒక్క చట్టం అమలు చేసేటప్పుడు ముందుగా దాని విశ్లేషణ కోసం నాలుగు మండలాలు పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకున్నాం. దేశానికి ఆగస్టు 15 న స్వాతంత్రం వచ్చిన విధంగానే వచ్చే ఆగస్టు నాటికి ధరణి నుంచి విముక్తి కల్పిస్తాం. మీ సమస్యలు అన్ని పరిష్కారం అవుతాయి . రాష్ట్రంలో 413 రెవెన్యూ గ్రామాల్లో నక్షలు లేవు. అయిదు గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్ లుగా అయిదు సంస్థలకు ఇచ్చాం. గత ప్రభుత్వంలో మాదిరిగా ఒక్కరికే ఇవ్వలేదు. ములుగుమాడుకు ఒక్క నక్ష తయారు చేసి ఇస్తాం.

రాష్ట్ర వ్యాప్తంగా భూమి లేకుండా ఉన్నట్లుగా చిత్రికరించారు గత ప్రభుత్వం నేతలు. రైతు బందు కోసం పెద్దల సహకారంతో అక్రమాలు చేశారు. ధరణి పేరుతో అక్రమంగా ఆనాడు ఇందిరమ్మ పేరుతో పేదలకు ఇచ్చిన భూములను తారు మారు చేశారు. భూభారతి రిజిస్ట్రేషన్ వ్యవస్థలో కూడా మార్పులు చేస్తున్నాం. స్లాట్ బుకింగ్ పెట్టి పారదర్శగా చేస్తున్నాం. గత ప్రభుత్వం చేపట్టిన అన్ని సంక్షేమ పథకాలు ఇస్తూ కొత్త పథకాలు ఇస్తున్నామని చెప్పారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

# పది ఫలితాల్లో మానుకోట టాప్

మొదటిపేజీ తరువాయి

మహబూబాబాద్, వెలుగు: ఇటీవల విడుదలైన పది పరీక్ష ఫలితాల్లో మానుకోట టాప్‌లో నిలవడం సంతోషాన్నిచ్చిందని, ఇదే స్థాయిలో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన రాష్ట్ర ఆవతరణ వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించి, మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లాలో ఈ ఏడాది 3634 మంది లబ్ధిదారులకు రూ.36,4 ,58,144 మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం రైతులకు విత్తనాల పంపిణీ చేపట్టారు. మహబూబాబాద్ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, అడిషనల్‌కలెక్టర్ కె.వీర బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు : మంత్రి సీతక్క



మొదటిపేజీ తరువాయి

ములుగు జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగులోని తంగేడు స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కలెక్టర్ దివాకర, ఎస్పీ పి.శబరీష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌బానోతు రవిచందర్, అడిషనల్ కలెక్టర్ సంపత్ రావుతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రగతి నివేదిక వినిపించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పథకంలో భాగంగా ములుగు జడ్పీ కార్యాలయ ఆవరణంలో నమూనా ఇందిరమ్మ ఇల్లును మంత్రి సీతక్క ప్రారంభించారు.

ఆ తర్వాత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రానున్న మేడారం మహాజాతరకు రూ.135 కోట్లతో పనులు చేపడుతున్నామని, ఇప్పటికే రూ.35 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా రూ.6 కోట్లతో పలు జంక్షన్లలో సింబల్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రూ.5 కోట్లతో మేడారంలోని జంపన్న వాగుపై సుందరీకరణ పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో రూ.కోటిన్నరతో, ఏటూరు నాగారం మండల కేంద్రంలో రూ.కోటితో కూరగాయల మార్కెట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నూతన కలెక్టర్ భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా ఆయుష్ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీని మంత్రి ప్రారంభించారు.

# పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ



గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి

జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం బండలింగాపూర్, జగ్గాసాగర్ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ మెంబర్లతో కలిసి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.

# సహకార సంఘాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి

జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండల కేంద్రంలోని విశాల తిరుపతి సహకార సంఘంను మంగళవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు.
రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.
పంట విస్తీర్ణం బట్టి ఎరువులు రైతులకు అందజేయాలన్నారు.
జిల్లా కలెక్టర్ వెంట సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ ఎం శ్రీనివాస్, సీనియర్ ఇన్స్పెక్టర్ నిజాం, మెట్పల్లి సహకార సంఘ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

# తిరుపతి మెట్ల మార్గంలో జారీ చేసే టోకెన్ల కౌంటర్‌లో మార్పు



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

తిరుమల తిరుపతి దేవస్థానం తాజాగా కీలక ప్రకటన చేసింది. శ్రీవారి మెట్ల మార్గంలో జారీ చేస్తున్న టోకెన్ల కౌంటర్‌ను తాత్కాలికంగా మార్పుచేస్తున్నట్లు వెల్లడించింది. శుక్రవారం నుంచి అలిపిరి వద్ద ఉన్న భూదేవి కాంప్లెక్స్ వద్ద దర్శన టోకెన్లు జారీ చేయాలని నిర్ణయించింది. ఈ మార్పు తాత్కాలికమే అని టీటీడీ ప్రకటించింది. భక్తులు దీనిని గమనించి సహకరించాలని కోరింది.

# పసుపు విత్తన శుద్ధి విధానం

**శ్యాం ప్రసాద్ గట్టాడి, కరపత్రం ఆర్మూర్**



లీటరు నీటిలో 3 గ్రాముల మెటలాక్సిల్ లేదా మాంకోజెట్ కలిపిన ద్రావణంలో కొమ్ములను 40 నిమిషాలు నానబెట్టి, తర్వాత నీడలో ఆరబెట్టి నాటాలి.
విత్తనానికి పొలుసు పురుగులు ఉంటే, లీటరు నీటికి 3-5 మిల్లీలీటర్ల మలాథియాన్ లేదా 2 మిల్లీలీటర్ల మోనోక్రోటోఫాస్ కలిపి నానబెట్టాలి.
తర్వాత నీరు మార్చి, లీటరు నీటికి 5 గ్రాముల ట్రైకోడెర్మావిరిడి కలిపి ద్రావణంలో ముంచి ఆరబెట్టి నాటితే రోగ నిరోధకత మెరుగవుతుంది

# 500 రూ.ల నోట్ల రద్దు ప్రచారం నమ్మవద్దు

కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి



రూ.500 నోట్లను మార్చి 2026 నాటికి అమలులోనుంచి తొలగిస్తారన్న ప్రచారం పూర్తిగా అసత్యమని కేంద్రం స్పష్టం చేసింది. ఓ యూట్యూబ్ ఛానెల్ వీడియో ఆధారంగా వస్తున్న ఈ వదంతిని ఖండిస్తూ PIB ఫ్యాక్ట్ చెక్ విభాగం 'ఎక్స్'లో స్పష్టం చేసింది. ప్రస్తుత రూ.500 నోట్లు చెలామణిలోనే కొనసాగుతాయని పేర్కొంది. నకిలీ ప్రచారాలను నమ్మరాదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల.కేంద్రంలోని రైతు వేదికలో నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం అనే కార్యక్రమం మంగళవారం వ్యవసాయ అధికారి ఆకు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం.. అనే వినూత్న కార్యక్రమం ప్రారంభం చేశారు. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని,పంట



విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని వ్యవసాయ అధికారి పేర్కొన్నారు.అనతరం రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఎలాల వెంకట్ రెడ్డి, డైరెక్టర్ లు గుమ్మల రమేష్,విండో చైర్మన్ బద్దం గోపి,ఎఇఓ లు రవళిక, సాయికృప,సాగర్, వినోద్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010-2011విద్యా సంవత్సరంలో పదవతరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమెళ్ళనం మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా పూర్వ



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

విద్యార్థులు తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకొన్నారు.ఆపాత మధుర సంఘటనలను గుర్తుచేసుకొన్నారు,జ్ఞాపకాలను పంచుకున్నారు. తమ అనుభవాలను తెలుసుకుని ఒకరిని ఒకరు అభినందించుకున్నారు.

# రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు...

- నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం:

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తమని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు అన్నారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం విత్తు కొద్ది పంట" కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి నియోజకవర్గంలోని సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని రైతు వేదికలో రైతులకు విత్తనాలను పంపిణి చేసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం ద్వారా వ్యవసాయ శాఖ మరియు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా స్థానిక వ్యవసాయ పరిశోధన



స్థానం కూనారం పరిశోధన స్థానం నుండి తయారు చేయబడిన వరి రకాలను ప్రతి ఒక్క రెవెన్యూ గ్రామం లో ముగ్గురు చొప్పున అభ్యుదయ రైతులను గుర్తించి వారికి నాణ్యమైన విత్తనాలు అందజేయడం ద్వారా వారు నాణ్యత ప్రమాణాలు పాటించి మంచి పంట దిగుబడిని సాధించి ఇతర రైతులకు విత్తనాన్ని పంపిణీ చేయడం వలన రైతులు నాణ్యమైన విత్తనాలు పొంది అధిక దిగుబడులు పొందుటకు వీలుతోపాటు విత్తనాలపై చెల్లించే అధిక ఖర్చును నివారించవచ్చు అదేవిధంగా రైతులు ముందస్తు వ్యవసాయాన్ని అలవాటు చేసుకోవడం వలన అధిక దిగుబడులు పొందడమే పాటు పకృతి వైపరీత్యాలనుండి తట్టుకొని రైతు లబ్ధి పొందటానికి అవకాశం ఉంటుందని వివరించారు. రైతులు రోహిణి కార్తిలో వరి నార్లు



పోసుకోవడం ద్వారా నార్లు బలంగా పెరిగి చిడపీడలను తట్టుకొని ముందుగా పంట చేతికి వస్తుందని వివరించారు నవంబర్లోని అనురాధ కార్తిలో నార్లు పోసుకోవడం ద్వారా రైతులు పకృతి వైపరీత్యాలనుండి కొడగండ్ల వాన నుండి తప్పించుకొని అధిక దిగబడులు పండుటకు అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలియజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ మోహన్ రావు, అలాగే మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పి.పద్మ ఏ.రాజు డి.ప్రశాంతు వై.రవితేజ, అర్. స్వప్న ఎన్.సౌమ్య వివిధ గ్రామాల రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్:

- నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తం

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం విత్తు కొద్ది పంట" కార్యక్రమంలో భాగంగా రామగుండం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం దగ్గరలో రైతులకు విత్తనాలను పంపిణి చేసి ఎమ్మెల్యే రాజ్ ఠాకుర్ మక్కన్ సింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం ద్వారా వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా తయారు చేయబడిన వరి రకాలను ప్రతి ఒక్క రెవెన్యూ గ్రామం లో ముగ్గురు చొప్పున అభ్యుదయ రైతులను గుర్తించి వారికి నాణ్యమైన విత్తనాలు అందజేయడం ద్వారా వారు నాణ్యత ప్రమాణాలు పాటించి మంచి పంట దిగుబడిని



సాధించి ఇతర రైతులకు విత్తనాన్ని పంపిణీ చేయడం వలన రైతులు నాణ్యమైన విత్తనాలు పొంది అధిక దిగుబడులు పొందుటకు వీలుతోపాటు విత్తనాలపై చెల్లించే అధిక ఖర్చును నివారించవచ్చు అని ,అదేవిధంగా రైతులు ముందస్తు వ్యవసాయాన్ని అలవాటు చేసుకోవడం వలన అధిక దిగుబడులు పొందడమే పాటు పకృతి వైపరీత్యాలనుండి తట్టుకొని రైతు లబ్ధి పొందటానికి అవకాశం ఉంటుందని వివరించారు. రైతులు రోహిణి కార్తిలో వరి నార్లు పోసుకోవడం ద్వారా నార్లు బలంగా పెరిగి చిడపీడలను తట్టుకొని ముందుగా పంట చేతికి వస్తుందని వివరించారు నవంబర్లోని అనురాధ కార్తిలో నార్లు పోసుకోవడం ద్వారా రైతులు పకృతి వైపరీత్యాలనుండి కొడగండ్ల వాన నుండి తప్పించుకొని అధిక దిగబడులు పండుటకు అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలియజేయడం జరిగింది..నాణ్యమైన విత్తన కిట్లు పంపిణి పై శాస్త్రవేత్త డాక్టర్.ఈ రజినీకాంత్ రైతులకు అవగాహన:మంగళవారం రైతు వేదిక పాలకుర్తి నందు గ్రామ గ్రామానికి వ్యవసాయ విశ్వవిద్యాలయ నాణ్యమైన విత్తన కిట్లు పంపిణి పై శాస్త్రవేత్త డాక్టర్.ఈ రజినీకాంత్ రైతుసోదరులకు అవగాహన కల్పించడం తో పాటు ఎంపిక చేసిన ప్రతి గ్రామ నుండి ముగ్గురు అభ్యుదయ రైతులు కు ఉచిత విత్తన కిట్లు పంపిణి చేసారు.రైతులకు ఇద్దరేసి రైతులకు 10 కిలోల వరి విత్తనాల కిట్ , 3 కిలోల పెసర విత్తన కిట్లను అందజేశారు.తదనంతరం శాస్త్రవేత్త డాక్టర్ ఈ.రజనీకాంత్ వరి రకాలను, సాగు మెలకువలను తెలిపారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి బండి ప్రమోద్ కుమార్ ,వ్యవసాయ విస్తరణ అధికారులు బి .శశిధర్ , ఎం .యోజన , జె.సుష్మా, అధిక సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.
7

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదవాడి సొంతింటికల.

**– యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు**

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూన్ 3**
జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మరియు కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకులు లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీ ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూబీ ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంతో, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆధ్వర్యంలో, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు దశాబ్ద కాలం తర్వాత తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వమే అందజేయడం జరిగింది అని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఈ హుజురాబాద్ నియోజకవర్గానికి ఇవ్వలేదని ఏద్దెవా చేశారు. నేడు




ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో అన్ని వర్గాలకు సంబంధించిన అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి న్యాయం జరుగుతుందని, ఇతర పార్టీల నాయకులు చేసేటువంటి తప్పుడు ప్ర చారాలను ప్రజలు నమ్మవద్దని,అర్హులైన ప్రతి ఒక్కరికి రెండో విడతలో న్యాయం జరుగుతుందని తెలియజేశారు. భవిష్యత్తులో




కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు ప్రజల ఆశీర్వాదాలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ఓరుగంటి రవీందర్ రావు ఉపాధ్యక్షులు బోలవేనా శంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల ప్రశాంత్, ఇందిరమ్మ కమిటీ మెబర్స్ గుర్రపు సంపత్ రెడ్డి, వేల్పుల మేఘన, పర్లపెల్లి స్వప్న తదితరులు పాల్గొనడం జరిగింది

# సిపి ఇదిగో వీడియో సాక్ష్యం మీ ఎస్సై భార్గవ్ చేసిన దుర్మార్గం

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ జూన్ 3**

**– తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి**
**– సమాజంలో పోలీసులు అంటే గౌరవం ఉండాలి కానీ భయం ఉండకూడదు**
**– సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ మహేందర్ ను కొట్టిన దెబ్బలకు ఇంకెన్ని సాక్ష్యాలు కావాలి**

హుజురాబాద్ పట్టణంలో విలేకరుల సమావేశంలో తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర ఇంచార్జి మాట్లాడుతూ గత 20 రోజుల కిందట సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ ఒక దళితుడిని చితకబాదిన విషయంపై అనేక సాక్షాలు జతచేస్తూ ఫిర్యాదు చేసిన కూడా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేకపోవడం చాలా బాధాకరం ఆయన కొడుతున్న వీడియో ఒకటి రిలీజ్ చేయడం జరిగింది ఎస్సై భార్గవ్ ఒక నియంతల ఒక సైకోలా ప్రవర్తిస్తూ ఇష్టం వచ్చిన




బూతులు తిడుతూ బాధితుడు మహేందర్ ఎలా చితకబాకుతున్నారో మీరే చూడాలని ప్రెస్ కు రిలీజ్ చేయడం జరిగింది ఎస్సై భార్గవ్ కు కొట్టే హక్కు ఏ రాజ్యాంగంలో ఏ చట్టంలో ఉందా ఉందని సూటిగా ప్రశ్నిస్తున్నాం అసలు ఎస్సై భార్గవ్ రాజ్యాంగ మీద



గాని చట్టం మీద గాని ఎలాంటి గౌరవం లేదు అవగాహన కూడా లేదని ఇలాంటి వ్యక్తులు పోలీస్ వ్యవస్థలో ఉండడం ఆ వ్యవస్థకే మచ్చ తెస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాం ఎస్సై భార్గవ్ పై హత్యాయత్నం కేసు, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీస్ అధికారులను కోరుతున్నాము పోలీసు వ్యవస్థ పై గౌరవం ఉంది కాబట్టి దళితులు ఇప్పటివరకు ఎలాంటి ఉద్యమలు చేయడం లేదు ఎస్సై భార్గవ్ కానిస్టేబుల్స్ ఆకాష్ రెడ్డి, రవికుమార్ ల పై సస్పెన్షన్ వేటు వేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాను

# అరుణాచల గిరి ప్రదక్షిణ యాత్రకు ప్రత్యేక బస్ సౌకర్యం హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ జూన్ 3**
అరుణాచల గిరి ప్రదక్షిణ యాత్రకు హుజురాబాద్ ఆర్టీసీ డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం ఈనెల 9న కలదని, ఇట్టి అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9న మధ్యాహ్నం 2 గంటలకు హుజురాబాద్ బస్ స్టేషన్ నుంచి బస్ బయలుదేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనం, మరుసటి రోజు 10వ తేదీన రాత్ వరకు అరుణాచలం చేరుకుని, 11వ తేదీన అరుణాచల గిరి ప్రదక్షి అనంతరము తిరిగి సాయంత్రం 4 గంటలకు ఆరుణాచలంలో బయలుదేరి 12వ తేదిన హుజురాబాద్ కి బస్ చేరుకుంటుందని డీఎం రవీంద్రనాథ్ తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సుకు చార్జి పెద్దలకు రూ. 4,500/-, పిల్లలకు రూ. 3,800/-




గా నిర్ణయించబడినదని, అడ్వాన్స్ బుకింగ్ కొరకు



ఈక్రింది ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు. 9959225924, 9704833971, 9247159535, 9441404841 కి ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యం కుడా ఉన్నదని, ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు.

# ... కీ.శే. ఎలిమిళ్ళ పుల్లయ్య 86 (రిటైర్డ్ ఎంపీడీవో) చూపు సజీవం

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూన్ 03**
– నేత్రదానంతో ఇద్దరికి చూపు...
– అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు...
– నేత్రాలను సేకరించిన ఎల్ వి పి కరీంనగర్ గాజుల సతీష్ .. కరీంనగర్ జిల్లా, జమ్మికుంటమండలం నివాసి అయిన ఎలిమిళ్ళ పుల్లయ్య (86) 03-06-25.రోజు సాయంత్రం నాలుగు గంటలకు వృద్ధాప్య కారణాల వలన మృతిచెందడం జరిగింది. వారి కుమారుడైన ఎలిమిళ్ళ రాజేంద్ర ప్రసాద్ సమాచారం మేరకు సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో, కరీంనగర్ ఎల్ వి పి టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్ వి పి ఐ బ్యాంక్ పంపడం జరిగింది.ఇద్దరు అంధులకు




చూపును ప్రసాదించిన , కుమారుడు కోడలు ఎలిమిళ్ళ రాజేంద్రప్రసాద్, శ్రీ వాణి, ఎలిమిళ్ళ. సంపత్ కుమార్ రవళి కూతుల్లు,అల్లుల్లు కొమురవెల్లి అనురాధ -రాజమౌళి తాడిశెట్టి శోభారాణి భర్త కీర్తిశేషులు రాములు కు. సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, , వంగల రమేష్ , చిదురాల శ్రీనివాస్, ముత్యాల జగదీశ్వర్ కు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు ,, జిల్లా అధ్యక్షుడు నరహరి,,లగిశెట్టి చంద్రమౌళి, మరియు బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తి కి ఐదు రోజుల జైలు శిక్ష:

**– రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రాజేశ్వరరావు:**



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 5 మందిని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా 8,000/- రూపాయల జరిమానా విధించారు. రెండవసారి పట్టుబడిన శనిగరపు సుమన్ కు ఐదు రోజుల జైలు శిక్ష విధించారు. అతనిని అనంతరం కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగిందనీ,రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉచిత కుట్టు శిక్షణ శిబిరం



**– రాణి రుద్రమ దేవి కుట్టు శిక్షణ కేంద్ర నిర్వాహకులు కటుకు ప్రవీణ్**

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు రాణి రుద్రమ దేవి కుట్టు శిక్షణ కేంద్ర నిర్వాహకులు కటుకు ప్రవీణ్ తెలిపారు. రామగుండం స్థానిక 13వ డివిజన్ లో రాణి రుద్రమదేవి ఉచిత నైపుణ్య శిక్షణ కేంద్రంలో 45 రోజుల ఉచిత కుట్టు శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. మంగళవారం ఉచిత కుట్టు శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమాన్ని కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మహిళాభివృద్ధికి ఆర్థికత చేకూరితే మరింత ముందుకెళ్లే అవకాశం ఉందని, ఇందుకు నా వంతు సహాయంగా ఉచిత శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి సుమారు 60 మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణాలో ఇప్పించడం జరిగిందనీ తెలిపారు. ఈ శిక్షణలో మేము ఎంతగానో నేర్చుకొని మా వంతు సహాయంగా మేము ఆర్థికంగా ముందుకెళ్తామని మహిళా మణులు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉచిత అబాకాస్ క్లాసులను కూడా స్టార్ట్ చేశామని, అబాకాస్ క్లాసుల ద్వారా పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని భావిస్తూ కటుకు ప్రవీణ్ ఇంత మంచి కార్యక్రమాలకు పూనుకున్నారని పిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సంస్థ ఫౌండేషన్ అధినేత నసీమా బేగం, శిక్షకురాలు రేష్మ, అధిక సంఖ్యలో బస్తీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

# జి.డి.కి ఓసి 5 గనినీ తనీఖీ చేసిన రీజియన్ సేఫ్టీ జిఎం



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
ఆర్జి రీజియన్ సేఫ్టీ జిఎంగా నూతనముగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్.మధుసూదన్ జి.డి.కి ఓసి 5 గనినీ తనీఖీ చేశారు. మైన్ అధికారులతో, క్వారీలో తీసుకుంటున్న రక్షణ చర్యలను పరిశీలించి, గనిలో చేపట్ట వలసిన రక్షణ చర్యలపై సమీక్షించి, తగు సూచనలు, సలహాలు చేశారు. ఈ తనిఖీలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సాయి ప్రసాద్, అఫీషియటింగ్ మేనేజర్ పొనుగోటి శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రమేష్, సీనియర్ సర్వే ఆఫీసర్ దీటి చంద్రమౌళి, బ్లాస్టింగ్ ఇంచార్జ్ పెరుమాళ్ళ శ్రీనివాస్, అడిషనల్ మేనేజర్ రవి, మరియు గంధం రాములు పాల్గొన్నారు.

# భూ భారతి -రెవిన్యూ సదస్సులు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూన్ 3**
జమ్మికుంట మండలం విలసాగర్ గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రెవెన్యూ సదస్సులో మొత్తం 71 దరఖాస్తులను స్వీకరించారు.
ఈ రెవెన్యూ సదస్సును రెవెన్యూ డివిజన్ అధికారి పర్యవేక్షించినారు.
ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నల్ల వెంకట రెడ్డి, నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్ ,గిర్దావర్లు సత్యనారాయణ , శంకర్ , ఎంపీ ఎస్, సర్వేయర్ లతోపాటు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

